




# ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు ముఖ్య భూమిక పోషించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



# రైతు సంక్షేమం దిశగా నాగర్‌కర్నూల్ జిల్లా ముందంజ



## ప్రధానమంత్రి ధన్-దాన్య పథకం ప్రారంభానికి ర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ఈనెల 11వ తేదీన ప్రధానమంత్రి ప్రారంభించే ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వ్యవసాయ, మత్స్య, ఇరిగేషన్, హార్టికల్చర్,అగ్రికల్చర్ మార్కెటింగ్,నీటిపారుదల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు.

# నేడు మొదటి విడత జడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 9 న మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి తెలియజేశారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్ల తో జడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం జారీ చేయనున్న మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓ

# పోరాటాల జండాలాకు అంకితమై చుక్కల్లోకి ఎక్కిన ఎర్ర సూర్యుడు సూరవరం సుధాకర్ రెడ్డి.

ఆగిపోయిన విప్లవ కెరటం లక్షల గొంతులకు అంకితమైన జీవితం.

లక్షలాది గుండెల వెలుగులను చూపి వేగుచుక్కగా మొలచిన.

సిపిఐ పార్టీ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి. సంస్మారాణ సభ.



# భార్యను హత్య చేసిన భర్త రిమాండ్

మఖ్తల్ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ నల్లపు లింగయ్య మీడియా సమావేశం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భర్త తన భార్యను కత్తితో పొడిచి,గొంతు కోసి హత్య చేసినటువంటి నిందితుడిని బుధవారం రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య మఖ్తల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో నిందితుని వివరాలు వెల్లడించారు. మఖ్తల్ మండలంలోని సత్యవార్ గ్రామంలో ఈనెల 03వ తేదీన ఫిర్యాదురాలు సబ్బుతిప్పమ్మ అనే మహిళ తన కూతురు వినోద (28)ను తన అల్లుడైన కృష్ణారెడ్డి హత్య చేసిండు అని ఫిర్యాదును పోలీస్ స్టేషన్లో ఇవ్వడం జరిగింది. ఇట్టి ఫిర్యాదుపై మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి కేసు నమోదు చేయగా, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు, డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సీఐ రామ్ లాల్ కేసు దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. నిందితుడు కృష్ణారెడ్డి (32) సంవత్సరాలు,వృత్తి ప్రైవేటు ఉద్యోగి, సైనిక్ పూరి, మేడ్చల్, మల్కాజ్ గిరి, హైదరాబాద్ 10 సంవత్సరాల క్రితం మృతురాలతో వివాహం జరపగా వారికి ఒక కొడుకు లక్షిత్ రెడ్డి, వయస్సు 8సం.లు సంతానం కలదు. వారు పెళ్లయిన ఆరు నెలల వరకు బాగానే ఉన్నారు కానీ తర్వాత కృష్ణారెడ్డికి ఉద్యోగం లేక మద్యానికి బానిసై తరచు భార్యను శారీరకంగా మానసికంగా హింసించేవాడు. ఇట్టి విషయాలను వినోద వారి తల్లిదండ్రులకు తెలుపగా అతనికి బాగుండాలని పలుమార్లు చెప్పి చూశారు, అయినా అతడు వారి మాటలు వినకుండా మద్యం తాగుతూ భార్యను వేధించేవాడు అతని వేదింపులను చూడలేక పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టిన కూడా అతనీ తీరు మారలేదు. అంతేకాకుండా తన భార్యపై అనుమానం పెంచుకొని చిత్రహింసలకు గురి చేసేవాడు. ఇది గమనించిన మృతురాలి తల్లిదండ్రులు ఆమెను ఆమె కొడుకును పుట్టిల్లు అయినా సత్యవార్ గ్రామానికి తీసుకువచ్చారు. గ్రామంలో ఉంటూ కూలి పని చేసుకుని జీవనం సాగించేవారు. ఇదిలా ఉండగా కృష్ణారెడ్డి 10,15 రోజులకు ఒకసారి నెలలో రెండు మూడు సార్లు భార్య, కొడుకు వద్దకు వచ్చి వెళ్లేవాడు అప్పుడప్పుడు ఫోన్లో మాట్లాడేవాడు కానీ కొన్నిసార్లు ఫోన్ బిజీ రావడంతో అనుమానం పెంచుకొని ఆమె వద్దకు వెళ్లినప్పుడల్లా గొడవపడి ఆమెను కొట్టేవాడు. అలా ఆమెపై అనుమానం పెరిగి విసుగు చెంది ఆమెను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని, రెండు మూడు సార్లు హత్య చేయడానికి పన్నాగం పని విఫలమయ్యాడు, ఎలాగైనా ఆమెను చంపాలని పథకం ప్రకారం కత్తిని హైదరాబాద్ డి-మార్ట్ లో కొన్ని తనతో పాటు స్కూటీలో పెట్టుకుని దసరా పండుగకు సత్యవార్ గ్రామానికి వచ్చాడు. ఆమెను స్వామి గుడికి స్కూటీపై వెళ్తూ ఆమెను మరియు కొడుకును బండిపై ఉంచి అతను కిందకు దూకగా వారిద్దరు కింద పడి తీవ్ర గాయాలు అయినాయి. నాడు పథకం ప్రకారం దసరా పండుగ సందర్భంగా అందరూ కుటుంబసభ్యులతో కలిసి పొలం వద్ద భోజనాలకు వెళ్దామని చెప్పి అక్కడ భోజనం చేశాక అందరూ వారి బండ్లపై తిరిగి వెళుతుండగా కృష్ణారెడ్డి తన స్కూటీ లో గాలి తక్కువగా ఉంది అని వారి నమ్మించి తన కొడుకుని అత్తవారి వెంట పంపాడు. అందరూ వెళ్లిపోయాక మార్గమధ్యలో సత్యవార్ గ్రామ శివారులో తన బండి ఆపి వినోదతో ఫోన్లో ఎవరితో మాట్లాడుతున్నావని గొడవపడి తనతో తెచ్చుకున్న కత్తిని తీసి ఆమెపై దాడి చేశాడు. అలా కత్తితో ఆమె కడుపులో మూడుసార్లు పొడవుగా ఆమె చేతులు అడ్డుగా పెడితే ఆమె చేతులపై కూడా కత్తితో పొడిచాడు, ఆమె కింద పడగా ఆమె గొంతు కోసి రక్తపు మడుగులో పడి ఉండడం చూసి వెంటనే అక్కడనుండి స్కూటీలో కత్తి దాచి పెట్టి అక్కడి నుండి పరారైనాడు. దర్యాప్తులో భాగంగా నిందితుడు కర్నూలు వెళుతున్నాడని నమ్మదగిన సమాచారంతో భూత్పూర్ ఎక్స్ రోడ్డు మహబూబ్ నగర్ లో నిందితుడిని స్కూటీతోపాటు పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా ఈ నేరం చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు, అతని నుండి హత్య చేయడానికి ఉపయోగించిన కత్తిని, స్కూటీని స్వాధీనం చేసుకుని నిందితుని రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు. ఇంకా అతనిపై గతంలో కూడా రాయదుర్గం పోలీస్ స్టేషన్లో, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో మరియు కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో నిందితునిపై పలు కేసులు నమోదు అయ్యాయి, అతని నేర ప్రవృత్తికి అలవాటు పడి మరియు భార్యపై అనుమానంతో ఈ హత్య చేయడం జరిగిందని డి.ఎస్.పి తెలిపారు. కేసు దర్యాప్తు చేదించడంలో బాగా పనిచేసిన మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, మాగనూరు ఎస్సై అశోక్ బాబు, క్రైమ్ స్టాఫ్ అశోక్, నరేష్, శ్రీకాంత్, శశిధర్ గౌడ్, , శ్రీహరి గౌడ్ లను డీఎస్పీ గారు అభినందించి త్వరలో ఎస్పీ చేతుల మీదుగా రివార్డు ఇవ్వడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు.

# చిన్నారులకు టీకాలు సకాలంలో వేయించాలి.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సబ్ సెంటర్లో చిన్నారులకు వైద్య పరీక్షలు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో పరీక్షలు బుధవారం రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు వారికి వేయాల్సిన పతి టీకా సకాలంలో వేయించాలని టీకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఏఎన్ఎం లకు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు

## ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు ముఖ్య భూమిక పోషించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు ముఖ్య భూమిక పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్/ ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో రిటర్నింగ్ అధికారుల సమావేశం నిర్వహించి వారి బాధ్యతలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో 13 జడ్పిటిసి, 136 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే జిల్లాలోని 272 గ్రామ పంచాయతీ లకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అయితే నామినేషన్ల ప్రక్రియ ను వీడియోగ్రఫీ తీయించాలని, నామినేషన్ లో అభ్యర్థి సంతకాలు లేకపోతే, సరైన ధ్రువపత్రాలు జత చేయకపోతే రిటర్నింగ్ అధికారులు గుర్తించి సరి చేయాలని, వీలైనంతవరకు నామినేషన్ తిరస్కరణకు గురి కాకుండా చూడాలని ఆర్ వో లకు కలెక్టర్ సూచించారు. నామినేషన్ వేసేందుకు 100 మీటర్ల దూరంలో కేవలం ఒకే వాహనం వచ్చేందుకు అనుమతి ఉంటుందని, నామినేషన్ వేసే గదిలో ముగ్గురు కంటే ఎక్కువ మంది వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ల పరిశీలన, అప్పీలు,ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, అభ్యర్థుల బీ ఫామ్ తదితర విషయాల గురించి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ క్లుప్తంగా వివరించారు. ఎన్నికల నియమావళి లోని ప్రతి పేజీని ప్రతి అక్షరాన్ని చదువుకొని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆర్ వో లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, అన్ని మండలాల ఆర్వోలు పాల్గొన్నారు.

## సరస్వతమ్మ భౌతికాయాని కినివాళులు అర్పించిన ఎన్మనబెట్ల గ్రామ మాజీ సర్పంచ్ మేకల నాగరాజు.

కొల్లాపూర్ మండలం ఎన్మన బెట్ల గ్రామానికి చెందిన



అమ్మమ్మ సరస్వతమ్మ (వయస్సు 95) వృద్ధాప్యం కారణంగా పరమపదించారు.తొమ్మిది దశాబ్దాలుగా ఆ వయసులో అన్ని అనుభవించిన అనుభవంలో ఆమె ప్రతిరూపం. ఆదర్శం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు.మాజీ పిఎసిఎస్ చైర్మన్ మరియు జెడ్పిటిసి రఘుపతి రావు,మాజీ జెడ్పిటిసి. హనుమంత్ నాయక్. మాజీ కౌన్సిలర్ రహీం పాషా. మాజీ సర్పంచ్ కొమ్ముకొమ్మువెంకటస్వామి. బాలరాజు.లోకేష్. మల్లయ్య . కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరాటాల జండాలాకు అంకితమై చుక్కల్లోకి ఎక్కిన ఎర్ర సూర్యుడు సూరవరం సుధాకర్ రెడ్డి.

ఆగిపోయిన విప్లవ కెరటం లక్షల గొంతుకలకు అంకితమైన జీవితం.
లక్షలాది గుండెల వెలుగులను చూసి వేసుకున్నా మొలచిన.
సిపిఐ పార్టీ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి. సంస్మరణ సభ.



**కొల్లాపూర్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రంలో మహబూబ్ ఫంక్షనాలు ఆవరణలో సిపిఐ పార్టీ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ వేడుకలు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి అంచలు అంచలుగా ఎదిగి భారతదేశానికి సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. 16 సంవత్సరాల వయసు నుండి 65 సంవత్సరాల వరకు ఆయన జీవితాన్ని సిపిఐ పార్టీకి అంకితం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం కోంద్రావుపల్లి గ్రామానికి చెందిన మహనీయుడు. ఆయన పాలమూరు జిల్లాకు అనేక సంక్షేమ పథకాలు. గ్రామాలను అభివృద్ధి చేయడంలో తన కీలక పాత్ర పోషించి ప్రజలను చైతన్యం చేసి. ఎర్రజెండాలకు పునాది వేసి గ్రామంల నుండి ఢిల్లీ వరకు చీమలదండుగా ప్రజలను ఏకతాటి మీదికి తెచ్చి ఢిల్లీ కోటకు గల్లీ మాట వినిపించిన మహనీయుడు సురవరం సుధాకర్ రెడ్డి. పాలమూరు జిల్లా ప్రజలు వలసగా వెళ తుంటే తన కళ్ళలో నీళ్లు పెట్టుకొని పాలమూరు జిల్లా ప్రజలకు నేను ఏదో ఒకటి చేయాలని ఆలోచన వచ్చింది. ఇక్కడ భూములకు సాగు నీళ్లు ఉంటే. పాలమూరు ప్రజలు వలస ఎందుకు వెళతారు అని ఆలోచన చేసిన మహనీయుడు సురవరం సుధాకర్ రెడ్డి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గురించి పాదయాత్రగా ప్రజలను ఏకం చేసుకుని రాష్ట్ర అసెంబ్లీ భవనము వరకు వెళ్లి. అసెంబ్లీలో మెమోరణ సమర్పించారు సురవరం సుధాకర్ రెడ్డి. ఆయన బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు అని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్ల రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. వనపర్తి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ. ప్రజా సేవకుడు నిబద్ధత కలిగిన నాయకుడు ఇక మన మధ్య లేరనే విషయము బాధాకరంగా ఉందని మాట్లాడారు. ఆయన రాజకీయ జీవితమంతా సామాన్య ప్రజల హక్కుల కోసం సమాజంలో సమానత్వం మరియు న్యాయం కోసం అహర్నిశలు కృషి చేశారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ. ఆయనకు తెలంగాణ ప్రజల పైన ఉన్న ప్రేమ సేవ నిస్వార్థ త్యాగం మనందరికీ స్ఫూర్తిదాయకరం ముఖ్యంగా తెలంగాణ ప్రాంత అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి మరిచిపోలేమని మాట్లాడారు. ఆయన ఆలోచనలు విలువలు చూపిన మార్గం ఇవన్నీ మనకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన లేని లోటు సీపీఐ పార్టీకి తీరని లోటు అని మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏలేని సుధాకర్ రావు మాట్లాడుతూ. ఆయనలో ఉన్న వినయం క్రమశిక్షణ మరియు నిష్పత పట్ల నిజంగా అరుదైనది ఇలాంటి నాయకుని స్మృతులు ఎల్లప్పుడూ మన హృదయాలలో నిలిచిపోయి ఉంటాయని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. ఆయన మన మధ్య లేరనే విషయం అత్యంత బాధాకరం సమానత్వం వారి న్యాయం కోసం అహర్నిశలు కృషి చేశారు. సిపిఐ పార్టీ అంటేనే క్రమశిక్షణలో ఉండే విధంగా ఆయన వేసిన అడుగులు భారతదేశ నికే ఆదర్శంగా నిలిచిపోయే విధముగా నడుచుకునే వ్యక్తి మహనీయుడు సురవరం సుధాకర్ రెడ్డి అని మాట్లాడాను. నెక్స్ట్ రాబోయే వర్ధంతి సభకు ఆయన విగ్రహాన్ని కొల్లాపూర్ తాలూకాలో విగ్ర ప్రతిష్ట చేస్తామని మాట్లాడారు. ముఖ్యమంత్రితో చర్చించి ఆయన సేవలు గురించి మాట్లాడి వివరించి అవసరమైతే ఆయన పేరు మీద అభివృద్ధి పథకంపై ఆయన పేరు పెట్టే అవకాశం కూడా ఉంటుందని మంత్రి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ. ఆయనతో నాకు ఉన్న సంబంధాలు ఇంతటితో చివరి దిశగా తెగిపోయాయని సభా వేదిక పైన నుండి కన్నీటి చుక్కలు రాలిపారు. సిపిఐ పార్టీ లో పనిచేసిన పార్టీ విభేదాలు లేకుండా మానవత్వంతో కలిసిమెలిసి ఇద్దరు ప్రేమానురాగాలతో ఉన్నాం కాబట్టి ఆయన లేని లోటు నాకు ఎంతో బాధాకరమని మాట్లాడారు. ఆయన ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలకు అందించిన సేవలు సిపిఐకి తీరని లోటు మహనీయుడు మన మధ్య లేనందుకు బాధాకరంగా ఉంది అని మాట్లాడాను. కొల్లాపూర్ నియోజక వర్గం నుండి రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయారు. అయినా ఓటమిని గెలుపు మాదిరిగా తీసుకొని తన గమ్యం లక్ష్యం చేరుకునేంతవరకు పార్టీలో అనేక ఉరుదుడుకులు ఎదుర్కొని గల్లి నుండి ఢిల్లీ దాకా ఎదిగిన నాయకుడు మహనీయుడు సురవరం సుధాకర్ రెడ్డి అని మాట్లాడారు. డాక్టర్ పగడాల శ్రీనివాస్ మాట్లాడుతూ. నేను 1998లో. కొల్లాపూర్ కు వచ్చినప్పుడు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం సుధా నర్సింగ్ హోమ్ హాస్పిటల్ స్థాపించినప్పుడు నుండి సురవరం సుధాకర్ రెడ్డి పెద్దాయనతో ఉన్న అనుబంధం గుర్తు చేశారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం ప్రజల పట్ల కృషి చేస్తూ ఆయన సిపిఐ పార్టీలో కొనసాగుతూ అభివృద్ధి వైపే అడుగు వేస్తూ ప్రజల కోసం తన జీవితం పార్టీ కోసం అంకితం చేశారు, కార్యక్రమంలో. రాష్ట్ర కార్యదర్శి ఎం బాల నరసింహ.సిపిఐ జిల్లా కార్యదర్శి.యుసూఫ్.జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఛాయాదేవి. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌడ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏసయ్య. ఆర్ ఇంద్ర వరద రెడ్డి సురవరం కపిల్. సిపిఐ మండల కార్యదర్శి పు మ్ముల శివుడు. తప్పక కిరణ్ కుమార్. మామిడి చెట్ల వెంకటస్వామి ఎండి యుసూఫ్. ఒత్తేతి నిరంజన్ నాయుడు. గంగ శివుడు శ్రావణ సుధాకర్ రెడ్డి. సిపిఐ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ అధికారులకు గుర్తింపు కార్డుల పంపిణీ..



**దేవరకద్ర అక్టోబర్ 8 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బుధవారము బూత్ లెవెల్ అధికారులకు తాసిల్దార్ దీపిక వారికి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. త్వరలో జరిగే ఎన్నికల సందర్భంగా బూత్ లెవెల్ అధికారులకు ఐడి గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. పంపిణీ చేసిన ఐడి కార్డులను బూతు లెవెల్ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి మించి ఖర్చు చేయరాదు

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్08:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయరాదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.రెండో సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచి అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన వ్యయం ప్రకారమే ఆయా అభ్యర్థులు ఎన్నికల ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అయితే ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి లక్షా 50 వేలు, సర్పంచి అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 2లక్షల 50 వేలు (5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలో) అంతలోపు జనాభా ఉన్న పంచాయతీలలో లక్షా 50 వేలు మాత్రమే అని, దీనిని అనుసరించి ఆయా గ్రామ పంచాయతీలలో వార్డు అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 30 నుంచి 50 వేలు ఉంటుందని ఆమె వెల్లడించారు. కాగా నామినేషన్ వేసిన రోజు నుంచి ఓట్ల లెక్కింపు చివరి రోజు వరకు ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిగణలోకి వస్తుందన్నారు. ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితికి మించి ఖర్చు చేసిన అభ్యర్థి ఒకవేళ గెలిచినా డిస్ క్వాలిఫై అవుతారని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్నింటిపై అభ్యంతరాలు వ్యక్తం చేయగా,వాటిని నిబంధనల మేరకు పరిశీలించి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కూడిన అధికారుల బృందం తగు నిర్ణయం తీసుకుంటుంది అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆస్ట్రో ల్యాబ్ ను సందర్శించిన

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రంలోని మోడల్ బేసిక్ హైస్కూల్ లో ఆస్ట్రో ల్యాబ్ ను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లు సందర్శించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆస్ట్రో ఫిజిక్స్ ఉపాధ్యాయుడు మిత్రా కలెక్టర్ కు ఈ లాబ్ లో ఉన్న టెలిస్కోప్, 42 రకాల ప్రయోగాలు, నక్షత్ర శాల, గ్రహాల గురించి ఏ విధంగా ఈ లాబ్ ను ఉపయోగించవచ్చు అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, సీ ఏం ఓ సుధాకర్ రెడ్డి, హెచ్ ఎం బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి షూటింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి దీపికను.

# అభినంధించి శాలువతో సన్మానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు




**కొల్లాపూర్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగిన 44వ జూనియర్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ బాలికల జట్టు తరుపున ఆడి మూడో స్థానంలో కృషిచేసిన.కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు వెంకటస్వామి జ్యోతి నాల్గవ కూతురు వి. దీపిక పాల్గొని తన అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించారు. మూడో స్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ,రత్న గిరి ఫౌం దేషన్ కన్వీనర్ దర్మతేజ సహకారం తో బుధవారం సాయంత్రం కొల్లాపూర్ లో జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన వి.దీపికను, కోచ్ విశ్రాంత పీఈటి బి.గోపాలం ను ఘనంగా సన్మానించి అభినందించారు. జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనుటకు వీ.దీపికకు నగదు రూ, ఐదువేలు మంత్రి అందించి, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని మంత్రి తెలిపారు. అలాగే నార్లాపూర్ గ్రామపంచాయతీ లో మాజీ సర్పంచ్ చిట్టెమ్మ వెంకటస్వామి ఆధ్వర్యంలో నల్లమల జాతీయ స్థాయి క్రీడాకారిణి వి. దీపికను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్, వరిదేల వాసి కోచ్ విశ్రాంత పి ఈటి బి.గోపాలం మాట్లాడుతూ వెనుకబడిన నల్లమల గ్రామీణ ప్రాంతంలోని క్రీడా అనుముత్యం రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై నవంబర్ 5 నుండి 10 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్ లో జరుగు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటుందన్నారు.క్రీడాకారిణి ని అభినందిస్తూ, చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, బాలికను గ్రామ ప్రజలందరూ ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కొల్లాపూర్ ఎస్సై హర్శికేస్ తన చాంబర్లో అమ్మాయిని ఘనంగా సన్మానించి అభినందించారు. క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక సహకారం అందించిన చందర్ నాయక్, మాజీ ఎం పీటీసీ రామన్ గౌడ్, మాల వెంకటస్వామి మున్నూరు నిరంజన్, జగపతిరావు పాల్గొన్నారు.

# మద్దూర్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం

ఆరు గ్యారంటీలు అమలు ఎక్కడ..?
కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల
బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే
బీసీలకు 50 రిజర్వేషన్ కల్పిస్తాం.
స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ సత్తా
చూపిద్దాం:మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్08:** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో బుధవారం రోజు షాప్ గార్డెన్ నందు ఉమ్మడి మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రజలను 420 హామీలతో మోసం చేసిందని ఆరోపించారు. ఎలాంటి అధికారం లేని తన అన్నకు హంగు ఆర్బాటలతో సెక్యూరిటీ కల్పించడం కొడంగల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయించడం రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు.నేడు బీసీలను 42 శాతం రిజర్వేషన్ అనే అంశంతో తనే అమలు చేస్తున్నట్టు ప్రకటించి తన సన్నిహితులతో బీసీలకు వ్యతిరేకంగా కోర్టులో కేసులు వేయించడం జరుగుతుందని ఆరోపించారు.రాబోవు కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు.కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. నాడు బిఆర్ఎస్ పార్టీ శంకుస్థాపన చేసిన పనులకు నేడు తను, తన సోదరుడు ప్రారంభోత్సవ చేస్తున్నారని ఆరోపించారు.కొడంగల్ నియోజకవర్గంలో పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.రాబోవు కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇలాంటి పోలీసులను వదిలే ప్రసక్తేలేదని హెచ్చరించారు.ఎలక్షన్ కమిషన్ ఒకవేళ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బిఆర్ఎస్ పార్టీ యొక్క సత్తా చూపాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. రమేష్ నాయక్ కు న్యాయం చేయాలి మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కంటి హాస్పిటల్ నిర్వహిస్తున్న రమేష్ నాయక్ కు సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలైన తాజుద్దీన్ మరియు యాసిన్ అనే వ్యక్తులు డబ్బుల కోసం రమేష్ నాయక్ ను బెదిరించడం శోచనీయా అంశమని గుర్తు చేస్తూ అలాంటి వారిని చట్టపరంగా శిక్షించాలని అన్నారు. సామాన్య వ్యక్తుల పై దాడి చేసిన వ్యక్తులు చట్టపరంగా శిక్షించబడకుండా సీఎం రేవంత్ రెడ్డి అండదండలతో సహజంగా తిరగడం జరుగుతుందని,ఆరోపించారు. మరో మూడు రోజుల్లో రమేష్ నాయక్ ను ఎక్కడున్నా తీసుకురావాలని అలాగే ఆయనకు న్యాయం చేయాలని లేకుంటే నియోజకవర్గంగా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ధర్నాలు రాస్తారోకలు నిర్వహించబడునని డీజీపీకి మరియు సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.వివిధ గ్రామాల కాంగ్రెస్ మరియు ఇతర పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రానికి చెందిన కొంతం విఠల్ బిఆర్ఎస్ పార్టీ సామాన్య కార్యకర్త కూతురు కొంతం శిరీషకు ఎంబిబిఎస్ సీటు రావడం వల్ల ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, వీరారెడ్డి,బసప్ప, శివకుమార్, జగదీశ్వర్, మద్దూరు మండల అధ్యక్షులు గోపాల్ ,కొత్తపల్లి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నెల్లి రాములు, నర్సింలు,రాజు, విఠల్, మహేందర్, హబీబ్, పీర్ హైమద్, వివిధ గ్రామాల మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థను ప్రజానుకూలంగా తీర్చిదిద్దాలి

ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలగాలి
జోగులాంబ జోన్ 7 డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 8.** మహబూబ్ నగర్ జిల్లా జోగులాంబ జోన్ 7 డీఐజీ ఎల్. ఎస్. చౌహాన్ బుధవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా పోలీస్ కార్యాలయం పరిధిలోని వివిధ విభాగాల డిపిఓ స్పెషల్ బ్రాంచ్. డి సి ఆర్ బి. ఏ ఆర్ హెడ్క్వార్టర్స్ తదితర విభాగాల పనితీరు రికార్డు నిర్వహణ.సిబ్బంది క్రమశిక్షణ పారదర్శకత. కార్యనిర్వహణ విధానాలను సమీక్షించారు. పోలీస్ రికార్డులు.రిజిస్టర్లు. ఆఫీస్ ఫైల్స్ బలగాల హాజరు రికార్డులు, ఆయుధ నిల్వలు వాహనాల సంరక్షణ విధానాన్ని పరిశీలించి సిబ్బంది నిబద్ధతపై పర్యవేక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ వ్యవస్థను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలతో అనుసంధానం మెరుగుపరచి.సకాలంలో స్పందించాలని అన్నారు. అప్పుడే పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణతో నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి. రికార్డులు సక్రమంగా నవీకరించబడిన విధంగా ఉంచడం అత్యవసరం. అధికారి సిబ్బంది మధ్య సమన్వయం ఉంటే సేవా నాణ్యత మరింత మెరుగుపడుతుందని అన్నారు. జిల్లాలో నేరాల నివారణ చట్టవ్యవస్థ కాపాడటంలో జిల్లా పోలీస్ బలగాలు చూపుతున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత క్రమశిక్షణతో ప్రజాసేవలో అగ్రగాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి. అదనపు ఎస్పీ ఎన్. బి. రత్నం. ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్. డిసి ఆర్ బి డీఎస్పీ రమణా రెడ్డి. ఏ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు. ఏవో రుక్మిణి భాయి. ఆర్ఐలు వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ అధికారిగా పదవి బాధ్యతలు

ఏవో జి.రాధమ్మ



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 8.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల నూతన వ్యవసాయ అధికారిగా బుధవారం నాడు ఏవో రాధమ్మ పదవి బాధ్యతలు చేపట్టారు అనంతరం ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వం నుంచి వచ్చే రైతులకు సంబంధించిన వ్యవసాయ సబ్సిడీ పథకాలను రైతులకు అందిస్తానని రైతులకు అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. మండలంలోని ప్రజలు రైతులు నాయకులు అందరూ సహకరించాలని ఆమె తెలిపారు.

# జాతీయ సదస్సుకు యాపర్ల ఉపాధ్యాయుడు మురళీకృష్ణ

**పెబ్బేరు అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి):** గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్ గల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్" వారు 10 నో బ్యాగ్ డే ల ద్వారా అభ్యసనాన్ని మెరుగుపరచడం "అనే అంశంపై తేదీ 9 /10/ 2025 నాడు, గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్ లో నిర్వహించనున్న జాతీయ సదస్సుకు యాపర్ల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మురళి కృష్ణ ఎంపికైనారు. ఈ సదస్సులు వారు "మన స్థానిక సాంస్కృతి, సాంప్రదాయాలు మరియు వృత్తులను నో బ్యాగ్ డేస్ లలో పాఠశాల నందు బోధించడం ద్వారా నాణ్యమైన విద్య అందుతుంది". అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు.దీని ద్వారా జాతీయ విద్యా విధానం యొక్క లక్ష్యమైన సుస్థిరాభివృద్ధి మరియు విద్యార్థులలో 50 శాతం వృత్తి నైపుణ్య శిక్షణ వైపు మరలు తారని తెలిపారు. ఈ సదస్సుకు మొత్తం తెలంగాణ రాష్ట్రం నుంచి నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఎంపికైనారు. జిల్లా విద్యాధికారి అబ్దుల్ గాని, మండల విద్యాధికారి జయరాములు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు నరసింహా రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హుస్సేన్ మరియు ఎస్సీ ప్రాథమిక పాఠశాల ప్రధానో



పాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు మురళి కృష్ణ అభినందనలు తెలిపారు.

# జీవితంలోని చివరిదశలో సుఖసంతోషాలతో ఉండాలి

-ఖైదీలకు మెనూ ప్రకారం ఆహారం ఇవ్వాలి

-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తాన



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 08(ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ శ్రీమతి నసీమ సుల్తాన బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఓల్డ్ ఏజ్ హోమ్ ను,సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని వారికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి వృద్ధాశ్రమ పరిసరాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని అన్నారు. వారిచే పాటలు పాడించి ఉత్సాహపర్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధాప్యం అనేది జీవితంలో చివరి దశ అని ఈ దశలో అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. వృద్ధులకు పండ్లు మరియు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు. ఇట్టి కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు వెంకటయ్య, వృద్ధులు పాల్గొన్నారు.తదనంతరం కల్వకుర్తి పట్టణంలోని సబ్ జైలు ను సందర్శించి సందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ వారికి కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని వారుంటే వారికి మా సంస్థ తరఫున ప్రభుత్వ న్యాయవాదిని ఉచితంగా నియమిస్తామని అన్నారు. అనంతరం వంటశాల, ఆహార పదార్థాలను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడి మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అనివారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జైల్ హెడ్ వార్డెన్ విజయ భాస్కర్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి.

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు.రైతులకు ఇచ్చిన హామీలను.

అన్ని అమలు చేసిన తర్వాతనే ఓట్లు అడగాలని

భారతీయ జనతా పార్టీ డిమాండ్.

మాజీ మండల అధ్యక్షులు తమటం సాయి కృష్ణ గౌడ్.

**కొల్లాపూర్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నది. అలివి కానీ హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలు ఇచ్చి 60 అబద్ధాలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి ఓట్లు వేసుకొని గద్దె పైన కూర్చొని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులకు కొత్తగా పెళ్లి చేసుకున్న వారికి.కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటుతులంబంగారం. మహాలక్ష్మి పథకం ద్వారా 18 సంవత్సరాల పైబడిన మహిళలకు 2500 రూపాయలు. వృద్ధులకు పింఛన్లు 2000 నుంచి 4000 రూపాయలు.వికలాంగుల పింఛను 6000 రూపాయలు.అదే విధంగా రాజీవ్ యువ వికాసం




ద్వారా 5 లక్షల రూపాయల లోన్లు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇస్తానని చెప్పి యువతను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగాలని. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో. భారతీయ జనతా పార్టీ నాయకులు సోమ భాస్కర్ గౌడ్. రమేష్. శేఖర్ రావు. నరసింహ. తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వలస కూలి యాదప్ప మృతి గ్రామంలో విషాదఛాయలు





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన కావలి యాదప్ప బొంబాయి కి వలస కార్మికుడిగా వెళ్లి అక్కడ మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈమధ్యనే కూతురు అనారోగ్యం కారణంగా కూతురుకు ఆరోగ్యం కోసం అప్పులు చేసి ప్రైవేట్ ఆస్పత్రిలో చూయించి కూతుర్ని బాగు చేయించుకున్నాడు, చేసిన అప్పులు తీర్చడానికి ముంబై కి వలస వెళ్లి మేస్త్రి పనిగా చేసేవాడు , ఈరోజు 14వ అంతస్తులో పనిచేస్తూ జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, దీంతో కోటకొండ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి ప్రతి ఒక్కరి దగ్గర తమ్ముడిగా అన్నగా మామగా పలకరించేవాడు అలాంటి వ్యక్తి ఆకస్మికంగా మరణించడం అందరూ కంటతడి పెట్టుకుంటున్నారు, నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు, అలాగే ఇలాంటి వలసలకు నిలయంగా మారినా నారంపేట జిల్లాను పూర్తిగా ఇప్పటికైనా ఇక్కడే పని కల్పించాలని పలువు రాజకీయ నాయకులు సంఘాల నాయకులు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు ఇలాంటి సంఘటనలు నారాయణపేట జిల్లాలోనే జరుగుతున్నాయని నారాయణపేట జిల్లా లోనే వలస కూలీలు ఎక్కువగా ఉంటున్నారని గతంలో ఇలాంటి సంఘటనలు నారాయణపేట జిల్లా లో జరిగాయని అభిప్రాయపడుతున్నారు . వలసలను ఆపాలని ఇలాంటి పనిచేసే వారికి ఉపాధి అవకాశాలు వారు డిమాండ్ చేస్తున్నారు

## రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

-వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు



నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 08 ప్రజా జ్యోతి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు బుధవారం జిల్లా కేంద్రంలో వాహనాల తనఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలంటూ వాహన దారులకు సూచనలు చేసారు. వాహనం నడిపే వారి ప్రాణంతో పాటు ఎదుటివారి ప్రాణాలను కాపాడే బాధ్యత కూడ వాహనదారుడిదేఅని అన్నారు. వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పించి సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారిపై చర్యలు తప్పవని, మద్యంతాగి వాహనం నడిపినా, మైనర్లు వాహనాలు నడిపినా అట్టి వాహనాలు సీజ్ చేసి వాహన యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

# నేడు మొదటి విడత జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్

: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 9 న మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి తెలియజేశారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్ల తో జడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం జారీ చేయనున్న మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడతన 8 జెడ్పిటిసిలు, 89 ఎంపీటీసీల స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్ ఓ, ఏ ఆర్ ఓ, ఎంపీడీవోలకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని,




నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పోలీస్ ద్వారా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ప్రధాన కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి. సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.పి.ఓ పార్థ సారథి, ఇతర అధికారులు హాజరయ్యారు.

# మా కూతురు ఆత్మహత్య చేసుకునే అంత పిరికిది కాదు

-ప్రియాంక మృతి కేసులో మలుపులు
ఎస్పీకి పిర్యాదు చేసిన తల్లిదండ్రులు
-ప్రియాంకను హత్య చేసిన వ్యక్తులను వదిలిపెటము
-ప్రియాంక తల్లిదండ్రులు ఆవేదన

**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 08:**మా కూతురు ఆత్మహత్య చేసుకునే అంత పిరికిది కాదు ప్రియాంక తల్లిదండ్రులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ గ్రామానికి చెందిన ప్రియాంక మృతి కేసులో కొత్త అనుమానాలు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన రఘునాథ్ గౌడ్ ప్రేమ పేరుతో మోసం చేశాడంటూ ప్రియాంక గత కొన్ని రోజులుగా చిన్నోనిపల్లిలో న్యాయం కోసం పోరాడుతూ ఈ నెల 4వ తేదీన ఆమె ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ మృతిచెందింది.ఈ ఘటనపై గట్టు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి 22 మందిపై కేసులు నమోదు చేశారు.కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ గౌడ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.ప్రియాంక తల్లిదండ్రులు మాట్లాడుతూ..మా అమ్మాయిది ఆత్మహత్య కాదు ముమ్మాటికి హత్యే అంటూ ప్రియాంక తల్లిదండ్రులు గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావును కలిసి పిర్యాదు చేశారు.తమ కూతురు మరణం వెనుక అనేక అనుమానాలు



ఉన్నాయని న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ విషయం పై గద్వాల డీఎస్పీ మొగిలయ్య మాట్లాడుతూ,ప్రియాంక ఆత్మహత్యకు కారణమైన వారిని ఎవరినీ వదిలిపెట్టం ఇప్పటివరకు 22 మందిపై కేసులు నమోదు చేసి ఒకరిని రిమాండ్ చేశాం ఇంకా విచారణ కొనసాగుతోంది అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**సిద్దిపేట :** జిల్లాలో స్వేచ్ఛగా నిష్పాక్షికంగాఎన్నికల ప్రవర్తనా నియమావళికి భంగం కలగకుండా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు బుధవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్ లు ఎసిఎల్బి, ఎసి రెవెన్యూ లతో కలిసి ఐడి ఓసి సమావేశ మందిరంలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది విధులు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలు జరిగేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని. జిల్లాలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, ఇబ్బందులను గుర్తించి వాటిని నిర్దేశించిన ఫార్మెట్ లలో నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, వారు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ఎస్ఎచ్ఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ స్థాయి అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పకడ్బంది నివేదికలు సిద్ధం చేయాలని, మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్, పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా ముందుగానే సమీక్షించుకోవాలని, పోలింగ్ రోజు పోలింగ్ సామాగ్రి తరలింపు మరియు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మరణించిన దామోదర్ గౌడ్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 08** ఇటిక్యాల ఎస్ ఐ కే.రవి తెలిపిన సమాచారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామానికి చెందిన దామోదర్ గౌడ్ 35 సం" గత కొంతకాలం నుండి మతిస్థిమితం సరిగా లేకపోవడంతో 07 -10 2025 రోజు ఉదయం 9:30 సమయంలో ఇంటిలో ఎవరు లేని సమయంలో ఏదో తెలియని పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు అది గమనించి చికిత్స నిమిత్తం కర్నూల్ గవర్నమెంట్ హాస్పటల్ కి తరలించడం జరిగింది.చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం చనిపోవడం జరిగింది మృతుడి భార్య లక్ష్మి మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఇటిక్యాల ఎస్సై కె.రవి తెలపడం జరిగింది.

## పేకాట స్తవారం పై పోలీసుల దాడి

**పెబ్బేరు అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** పెబ్బేరు మండలం రంగాపూర్ శివారులలో కర్నూలు వైపు గల ఎన్ హెచ్ 44 రోడ్డు కుడివైపున అందాజ 400 మీటర్ల దూరంలో కృష్ణానది వంతెన దగ్గర పాడుబడిన నీటి ప్లాంట్ వద్ద గద్వాల ఏరియా మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఉప్పరి ఆంజనేయులు, గువ్వల రాముడు, కావాలి ఊశన్న, బండమీది గోవింద్, కావాలి బాలకృష్ణ మరియు కొంతమంది కలిసి డబ్బులు పెట్టి మూడు ముక్కలాట ఆడుతూ ఉండగా నమ్మదగ్గ సమాచారం మేరకు పై స్థలమునకు ఎస్సై పెబ్బేరు మరియు సిబ్బంది వెళ్లి రైడ్ చేయగా ఐదు మంది నిందితులు మరియు వారి వద్ద నుంచి మొత్తం= 22,250/- నగదును, 5 సెల్ ఫోన్ లను, 10 బైకులను, అదేవిధంగా పేక ముక్కలను, స్వాదినపరుచుకున్నాము. అంతేగాక మరి కొంతమంది అక్కడి నుండి పారిపోయినారు. తదుపరి ఇద్దరు పంచల సమక్షంలో అక్కడే పంచనామా నిర్వహించి, వీరిని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

**వనపర్తి :** ఎన్నికల నగారా మోగించిన నిరంజనుడు.బాకీ కార్డుల పంపిణీకి ప్రజల అనూహ్య స్పందన.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడం ఖాయం.వెల్లువలా తరలివచ్చిన బి.ఆర్.ఎస్ శ్రేణులు.మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి ఎన్నికల నగారా మోగించి పాటగడ్డ(20వ వార్డ్)నందు అలవికాని, ఆచరణ సాధ్యం కాని,అమలు కానీ హామీలు ఇచ్చి బకాయిపడ్డ రూపాయలు ఎన్నో బాకీ కార్డు ద్వారా ఇంటింటికి పంపిణీ చేశారు. బాకీ కార్డులు అందుకున్న మహిళలు, నిరుద్యోగులు,వృద్ధులు అనూహ్యంగా స్పందిస్తూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు వివరిస్తూ వారికి బుద్ధి చెబుతామని కె.సి.ఆర్ కి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ,మహాలక్ష్మి ద్వారా మహిళకు 50000,రైతు భరోసా ద్వారా 76000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థులకు విద్యా బరోసా,విద్యార్థినులకు స్కూటీలు,వృద్దుల ఫించన్ల ద్వారా 44000,వికలాంగుల ఫించన్ల ద్వారా 44000,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. దేశచరిత్రలో ఇంతగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో బి.ఆర్.ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం దిశగా నాగర్‌కర్నూల్ జిల్లా ముందంజ

ప్రధానమంత్రి ధన్-
దాన్య పథకం ప్రారంభానికి
ర్పాట్లు చేయాలి
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 08 ప్రజా జ్యోతి** ఈనెల 11వ తేదీన ప్రధానమంత్రి ప్రారంభించే ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వ్యవసాయ, మత్స్య, ఇరిగేషన్, హార్టికల్చర్,అగ్రికల్చర్ మార్కెటింగ్,నీటిపారుదల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జిల్లాను రాష్ట్రం మరియు దేశంలో మోడల్ జిల్లాగా నిలపాలన్నారు. ఈ పథకంతో రైతుల ఆదాయాన్ని పెంచడం, పంట ఉత్పత్తి మరియు మార్కెటింగ్ వ్యవస్థలో నూతన ఆవిష్కరణలు చేపట్టడం, నీటివనరుల సమర్థ వినియోగం, మత్స్య మరియు పశుసంవర్ధక రంగాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రతి శాఖ బాధ్యతను గుర్తించి, సమన్వయంతో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, వివిధ శాఖల సమిష్టి కృషితో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయగలమని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ నెల 11న,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్న కార్యక్రమం కోసం పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని,వేదిక ఏర్పాట్లు, భద్రతా చర్యలు,సాంకేతిక ఏర్పాట్లు,రైతు ప్రదర్శనలు, అవగాహన శిబిరాల అంశాలపై సంబంధిత శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ కార్యక్రమం మన జిల్లా అమలులో అగ్రగామిగా నిలిస్తే, రైతులకు శాశ్వతమైన ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని కలెక్టర్ అన్నారు.అంతకుముందు దేశ రాజధాని ఢిల్లీ నుండి తెలంగాణ రాష్ట్రంలోని ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి ఎంపిక చేసిన నాగర్ కర్నూల్,నారాయణపేట,గద్వాల, జనగాం జిల్లాల కలెక్టర్లు,వ్యవసాయాధికారులతో భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దివేస్ చతుర్వేది ధన్ ధాన్య యోజన పథకం విధివిధానాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దివేస్






చతుర్వేది, మాట్లాడుతూ భారతదేశ వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి పరిచి, రైతులకు ప్రయోజనం చేకూరేలా ఇప్పటికే ఉన్న 36 పథకాలను విలీనం చేసి,వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 11న, ప్రారంభం చేయనున్నారని తెలిపారు. సంవత్సరానికి రూ.24,000 కోట్ల వ్యయంతో ఈ పథకం ఆరు సంవత్సరాల పాటు అమలులో ఉంటుందని,దేశవ్యాప్తంగా 100 వెనుకబడిన జిల్లాలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. పథకం లక్ష్యాలు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం,పంటల విద్యుద్ధీకరణ ప్రోత్సహించడం సుస్థిర వ్యవసాయ పద్ధతులను విస్తరించడం, పంచాయతీ,బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం నిల్వ సదుపాయాలను బలోపేతం చేయడం. మైక్రో ఇరిగేషన్ వంటి నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం.వ్యవసాయ రుణాలను సులభం చేయడం జరుగుతుందని, ఈ యోజన కేవలం ఒక పథకం మాత్రమే కాకుండా 11 మంత్రిత్వ శాఖలు, విభాగాల కింద అమలులో ఉన్న 36 పథకాలను సమన్వయం చేస్తూ పీఎం కిసాన్, ఫసల్ బీమా యోజన,వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ వంటి పథకాలన్నీ ఇందులో భాగ్యస్వామ్యం అవుతాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలను జోడించి,ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా రైతులు లాభం పొందేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ధన్ ధాన్య కృషి సమితి ఏర్పాటై ప్రణాళికను సిద్ధం చేసి,అమలును పర్యవేక్షిస్తుందని, రాష్ట్ర స్థాయిలో ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన రాష్ట్ర ధన్ ధాన్య సమితి ఏర్పాటవుతుందని, జిల్లా స్థాయిలో బేస్‌లైన్ సర్వే నిర్వహించి ఉత్పాదకత లోపాలు,మార్కెట్ మౌలిక సదుపాయాల కొరత వంటి అంశాలను విశ్లేషించిన తర్వాత వాటి ఆధారంగా ఐదేళ్ల ఫలితాల ఆధారిత కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి పథకాన్ని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.ఈనెల 11న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించే కార్యక్రమాన్ని రైతులువీక్షించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మురళి, అధికారి నీతి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ

**భద్రత ఏర్పాట్లు,సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల :** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు.ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టర్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు..

## భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని ఉరితీయాలి

**కోరుట్ల లో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**

**కోరుట్ల :** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయి పైన దాడి చేసిన లాయర్ ను ఉరితీయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఆ సంఘాల ఆధ్వర్యంలో సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు కుల వివక్ష కొనసాగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి పెద్ద హోదాలో ఉన్న దళిత ఉన్నంత వ్యక్తులకు ఎక్కడో ప్రాంతంలో అవమానం జరుగుతుందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి జరగడం దేశంలో జరుగుతున్న పరిణామాలకు నిదర్శనం అన్నారు. దేశంలోని మనువాదులు దళితులను అనుగదొక్కాలని కోణంలోని ఆలోచిస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఇతర రంగాలలో ఉన్న వారిని అవమానించడం కొనసాగుతున్నాయని అన్నారు. దళితులను అవమానిస్తే యావజ్జీవ కారాగారా శిక్షణ, ఉరిశిక్ష అమలు అయ్యే విధంగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన మూర్ఖుడైన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, ఇంద్రాల హరీష్, పొట్ట లక్ష్మణ్, సామల దశరథం, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, కండ్లే మైకల్, మైస అనంతరావు,చిట్యాల లచ్చయ్య, దామ శ్రావణ్, మైస నవీన్, కల్లూరి దేవయ్య, ఐలాపూర్ లక్ష్మణ్, దామ ఆనంద్, గంగాధర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల దగ్గరికే లాకర్లు.. ఆరమ్ నుంచి కొత్త సర్వీస్.

**హైదరాబాద్ :** ప్రైవేటు సేఫ్ డిపాజిట్ లాకర్ల సంస్థ ఆరమ్ హైదరాబాద్లో ప్రవేశించింది. 24 గంటలూ అందుబాటులో ఉండే టెక్ ఎనేబుల్డ్ బ్యాంకు లాకర్ సేవలను సత్వ మాగ్నస్, అపర్ణ సరోవర్ గ్రాండ్ గేటెడ్ కమ్యూనిటీల్లో అందిస్తోంది. స్విస్ తరహా భద్రత, 24 గంటల్లో ఎప్పుడైనా యాక్సెస్ చేసుకోగల సౌకర్యంతో ఖరీదైన ఇండ్లకు ఈ సదుపాయాన్ని అందిస్తున్నామని ఆరమ్ ప్రకటించింది. 2026 నాటికి 50 ప్రీమియం కమ్యూనిటీల్లో 10వేల లాకర్లను అమర్చుతామని తెలిపింది. ఇది వరకే బెంగళూరు, విశాఖపట్నంలో వేలాది లాకర్లను అమర్చామని ప్రకటించింది. ప్రతి లాకర్కు రూ. కోటి వరకు బీమా ఉంటుంది. విలువైన వస్తువులు తీసుకోవడానికి ప్రైవేటు లాంజ్కు వెళ్లవచ్చు. యాప్ ఆధారిత యాక్సెస్ ఉంటుందని ఆరమ్ సీఈఓ విజయ్ అరిశెట్టి తెలిపారు. ఈ ఏడాది చివరకు ఐదు వేల లాకర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. లాకర్లకు అద్దె రూ.25 వేల వరకు ఉంటుందని చెప్పారు.